సాహితీస్రవంతి

"జంఘాలశాస్త్రి" ఉపన్యాసములు

మానవ స్వభావము, కవి వైశిష్ట్యము

నేను సత్రానికిఁబోవుసరికి జంఘాలశాస్త్రి యిట్లు పలుకుచుండెను :-

వింటిరా, నాయనలారా! మన బుద్ధు లిటులున్నవి. ఒకరు చేసినగాని మనము ఏమియు జేయము ఒకరు ఏదిచేసిన దానినే మనము గ్రుడ్డిగా ననుసరింతుము. దానినే పాశ్చాత్యులు మీమ్ మైండెడ్‌నెస్ అనియు, మన భారతీయులు 'గొఱ్ఱెబుద్ధి'యో 'మేక నైజమో' యనియు నందురు. అయిన, మనకు 'ఒరిజినాలిటీ'అనగా స్వబుద్ధి లేదా లేకేమి? మనకొకరి ననుసరింపవలెనను బుద్ధి యున్నదిగదా! అదియే భారతీయులమగు మనకున్న స్వబుద్ధి.

నాయనలారా! నేనొకనాడు కాకినాడ 'లాకుల' యొద్ద కొకమిత్రుని జూచుటకై పోవుచుంటిని. త్రోవలో నొక గుంపు జూచితిని. అందొక్కని 'నేమి చూచుచున్నవయ్యా' యని అడిగితిని, "అందఱు నేదో జూచుచుండ నేనునుఁ జూచుచున్నా"నని యాతఁడు బదులు వల్కెను. అతని కింకను విషయమవగతము గాకున్నను జూచుచుండెనుగాఁబోలునని మఱియొక్కని నడిగితిని, అతఁడునట్లే పల్కెను. సుమారుందఱు నట్లే ప్రత్యుత్తర మిచ్చిరి. నేను వారి మూర్ఖతకుఁ జింతిల్లుచు ముందుకు పాగుచుండ నొకఁడు దన ప్రక్కనున్న మిత్రునితో నిట్లనెను.

"ఏమిరా! వెంకట్రావూ! ఇపుడు నమ్మినావా, మన యూరివారు గొఱ్ఱెలని? నేను ముమ్మందుగా ఆ చెట్టుఁ జూచుచుండ విరువురు వచ్చిరి. అట్లు గుంపేర్పడినది. ఒక్కనికైనా నాఁ గారణము దెలియునా? మరి యేల చూడవలయును?"

నాయనలారా! మరి యొకసారి బెజవాడ పోతిని. అది రవీన్ కాలవయఁట. కాని, నిత్యమది యాపాయాత మనుష్య వరాహాదిజంతు మలమూత్రాది కళ్మల సమన్వితమై తానేగదా బెజవాడ పురి నున్న యన్నికాలువల కన్న మిక్కిలి కల్మషురాలనని కాఁబోలు మిడిసి మిడిసి వర్షియుటచే రబ్బిష్ కాలువ యని నామాంతర మొందినది. అటనసేతువులు మూగియుండిరి. వారిని గూడనిట్లే ప్రశ్నించితిని. కాని నగరమగుటచే (సిటీ) నిటకొందరు నాగరికులున్నారు. వారిలో గొందరు జాలరి యొకఁడు మత్స్యముల బట్టుచుండ జూచుచున్నామని నుడివిరి. "ఎంతసేపైనది? చేపలేమైన బడినవా?" యని ప్రక్కనున్న యొక్క వక్త కావిలేఖకుఁడు కాఁబోలు ప్రశ్నించెను. "గంటన్నరయైనది, ఒక్క మత్స్యమైనను బట్టువడలేదు. కాని యిపుడే యొక చింకి చెప్పుదగులుకొన్న"దని యాతఁడు విసుగుకొనుచుపోయెను.

నాయనలారా! చేప దొరకిననేమి? చింకి చెప్పు దొరకిననేమి? వారికెందులకింత యాతురత? 'రబ్బిషు'కాలువలో చింకి చెప్పు గాక క్రొత్త 'బాటా బూటు' దొరకునా? చేప మాత్రము దొరకునా? చుట్టు ప్రక్కల నాసుకొనియున్న యిండ్లలో మండువారు జనులు గనుక ప్రతుకుచున్నారుగాని,యీ కాలువలోనున్న చేపలెట్లు ప్రతుకును? ఇపుడాయుస్మత్తుఁడుండినచో "భారతమాత కారహార తుల్యమగు నడుములెల్ల ప్రాపిన తమవగునది యీ రబ్బిషు శెనాలే" అనియు, కవులు గిడుసుందనము గలిగి జలదరత్వమునే కాక భూదరత్వమునుగూడ నలవర్చుకొన్నవనియు, ఆ మాయి శ్రమల గుచేలు శేవల జలచరములుగా నుండి సముద్రమును జేరు లోఁలఁదమజాతిని గొంతవరకు నశింపజేసి కొనుచున్నవ"నియు సిద్ధాంతముచేసి యుండక పోవునా? అదునిక భావ కవుల సూక్ష్మదృష్టి యింతను నీ బెజవాడ ముఖికిపైబడియుండదు. కానిచో వారి పైత్యం వారిచే నిట్లు వ్రాయించి యుండక పోవునా?

"ఏ యూరి నందుల గొండుల
మందలు మందలుగా నందులు నందరించు,
ఏ యూరి శ్వేతాంబరుల
నవి 'బ్రేక' వేసి 'బరాబు' సేయు,
ఏ యూర గంగ యమునను వోలి
ముఖికి కాల్వలు బరవళ్లు ద్రొక్కు,
ఏ యూర నా సుగంధమును గ్రోలి
జనులు తరుచుగా మూర్ఛిలుచుంద్రు,
కృష్ణమ్మ నిలువనోపక రయమున పారిపోవు
దుర్గమ్మ గంతులో దుర్గమున కెగిరిపోయె
అట్టి నిర్మల పనోజ్ఞ శోభ నొప్పారు
విజయవాడను నీ నుండ నోప."

(వాణిదాసుఁడు లేచి 'ఇది పీసమేనా'? యని ప్రశ్నించెను.)

వాణిదాసా! నీవు సరిగా వినుటలేదు. 'భావకవుల'ని నుడివితిని. వారికి యతి, గతి, ఛందస్సులతో బనిలేదు గదా!

('అయ్యా, విషయాంతరములలోనికి దోవుచున్నారు, ప్రకృతములోనికి రండ'ని సభలో గేక).

నాయనా! నీ వేమి విజయవాడ నివాసివా? నీకేల యీ బాధ? నాయనలారా! చూచితిరా! ఈ స్వగ్రామ మహిమాని యెవఁడోగాని ముందికను నేమి చెప్పుదునోయని కాఁబోలు 'విషయములోనికి దిగవయ్యా' యనుచున్నాడు. వాని యాతురత జూచుచున్నారుగదా! దానిని జూపుటకే యింత యల్లితిని. మంచిది.

నాయనలారా! మనము స్వగ్రామ నిందను భరింపలేము. కాని స్వగ్రామ పతనమును భరింపగలము మన గ్రామ పతనము మనకు నిజమైన పతనముగాదు. అది యొకలరు దెలిసినపుడే మనము దానిని నిజమైన పతనముగా భావింతుము. పోనీ! దాని వరకు మనము భోజనమునకు దడుముకొన సక్కఱలేదు మన కుష్టోదకములు కాపీ బాధ యెల్లకాలము తీరిపోవును మన యింట బిల్లల సుమముల కోరిక యెల్ల కాలము నెరవేఱుచుండును. వీలన నాతఁడు మన కెల్లప్పుడు పూలమాలల నర్పించుచుండును. ఆకవి 'కవి'యన్న వానికి జామాను నర్పించును తాను చింకిగావంచే దరించును పిల్లల కొక్క 'బిస్కట్టు' కొనలేని వానికి పిటుగురెందుకు? వాణిదాసుడు నాపై గొఱకొఱ చూపులు ప్రసరింప జేయుచున్నాడు. నాసుకృతములేదు స్వచ్ఛమైన విమర్శనునకు భయమేల? నేనొక కవినెఱుగుదును ఆతఁడు 'కవి' యనగా దరిద్రుఁడని చెప్పినాడు సూతన నిపుణుఁడర్థలేల దరి యర్థము నందిపుచ్చుకొన్నారో తెలియుటలేదన్నాడు.

నాయనలారా! ఎంతకని చెప్పుదు మను? వినువాడున్న గవికి భోజన పానాది సహజాతములుండవు. మూత్రపురీషములుగూడ జ్ఞప్తికి రావు అహో ఇదియేగదా యలౌకికానందము! బ్రహ్మానంద సహోదరము! కవి, కవి కలసిన నిక చెప్పవలయునా? వారొక పద్యము చదువును. "ఆగు ఆగు! నాది విను"మని యాతఁడనును. "నిరంతరము నీవేనా?"అని ఈతఁడు దీవులాడును, "ఇది వినవోయ్, ఎంతబాగా ప్రాశారో!" యని యాతని ఆత్మవిశ్వాసాది వివిధ భావ కదంబ రంగత్తరంగ సంఘట్టనా జని తాత్మోత్కర్షాభివ్యక్తీకరణరూప శబ్ద బ్రహ్మస్వరూప హవాక్యము, ఇంతటితో సరియా? నేటి నేటి యీ కవి విమర్శకుడు గూడను, ఒక పర్యాయమొక కవి స్వీయ కవితావశనమునకై పిలువబడెను. అతఁడు చదివిన మొదటి పద్యమిది.

"శ్రీ భవని రమణీ భవ్యరమణీయ
వరణీయ సుస్తవయికి మొక్కి
కమనీయ తపనీయ కమలి నీ నిరపాద
యైన వాణీస్తనద్వయినెంచి"

అతఁడు పద్యముఁబూర్తిగా జదువక యాపివేసి తాను 'న, ణ' లను బహుళముగా నేలయనుయోగించి నాడో చెప్పుచు స్తనములు స్మరించుచు గావ్య ప్రారంభ మొనర్చు కవులలో దానే మొదటి వాడనవిచెప్పి వాని యావశ్యకతను, సార్థక్యమును నిశదీకరించి, యాతనికి నిర్ణయించిన సమయము పదినిముషములు కాగా, గంటన్నర కాల్చివేసెను. సభ్యులలో నాతని ధోరణి భరింపలేక 'రాపీ' త్రాగుటకో, 'సోపెయిన్' కొని తెచ్చుకొనుటకో యొకఁడు పోవుచుండ నాతఁడు "నాయనా! రసవత్తరుల్ పోవుచున్నావు. నా ఎద్యములు బూర్తిగనిని మఱిపో" యని మందలించెను. ఆతని గొంతు పెద్దది. ఏ బిడిపమందిరవంటి పిల్లలో దన మాగొంతున నిప్పేయి మిడిపోవును. ఎంతమందిని బలాత్కరించి కూర్చుండబెట్టి పద్యములు వినిపించి యనుభవము సమకూర్చుకొనిన గొంతో! భీమదాలో 'రైలెక్కి దెందులూరులో దిగవలసియుండ బిట్రగుంట వరకు మెలకువరావి మొద్దునిద్దుర పోవువారిని మేల్కొలుపుటకై యిట్టివారిని ప్రభుత్వము వాలు నియోగించినచో నెంత బాగుండెడిది! కావ్యపఠన మనగానే సభికులకు స్వప్నమున బులి కన్పించినట్లగును, కార్యక్రమమును జూచికొనియే కాఁబోలు నాంధ్ర పత్రికలు కొందఱు. 'ఏడెక్కితే' నవలకు కొందఱు, చీట్లపేక కొందరు తెచ్చికొనినారు. ఒక శ్రీ తన యత్తను దానెట్లు ధిక్కరించినదో నూతన చరిత్ర వనితానమక్షమున విశదీకరించినది. వేఱొకతె యెట్లు 'వారవనిత' ఘనతా ఘనతా పహారి సంతత మదురాదరోదిత సుధారస ధారలుగ్రోలు' భర్తను, నిరంతర పాకగృహ ప్రవేశ నిరాకరణ, సమస్త దేశ ధిక్కరణ, సర్వదా భర్తృ పంచిత ధన తస్కరణాద్యుపాయములచే స్వోన్నతునిగా జేసికొనినదో పనివరమగ వర్ణించినది. కవికి బాధకలిగిది. కోపమురాలేదు కవికి గ్రోధము రాదు. క్రోధమానిన వాని కావ్యమునకు శ్రోతలు మరి దొరకరుగదా! ఆతఁడు దీనవదనుడై వారందర నొక్క తృటి కాల మోపిక నూని వినుడని ప్రార్థించి పద్యములు బూర్తిచేసి సగర్వముగ గద్దెదిగెను. ఒక సంక్తి జదివి పదిపర్యాయములు సభను ఎరికించు పిచ్చి కవికున్నది. ఇది విమర్శకునకేది? ఉపన్యసకునకేది?

ఇక ననువాదకవుల సంగతి సరే సరి! ప్రస్తుతము బందకవుల ప్రసంగమువద్దు (వాణిదాసుడు నీ మిత్రుఁడుగదా మఱి యని సభలో గేక) ఒక యనువాదకవిని నేనెఱుఁగుదును. అతఁడు "కుమార సంభవమం"దలి యయిదవ సర్గ నాంధ్రీకరించినాడు. ఇక నాంధ్ర కవితా ప్రపంచము నుద్ధరించినట్లు మా టారును. అతని పద్యములు చూతుము గదా, గుండె నీరైపోయినది తెనుగును మరచిపోయిన వాళ్లందు ననిపించినది. ఛందోవ్యాకరణముల వైపునకే దృష్టిగాని రసమును జూపింపదే! అయినను "గుహురి సంభవము." "అభిజ్ఞాన శాకుంతలము," 'వాల్మీకి రామాయణము" వంటి గ్రంథములనువాదమును సహింపనా? ఏమి వారి వైర్యము! ఏమి వీని సాహసము! ఏమి వీని యిజ్జత!ఏమి వీనిమూర్ఖత! నాల్గున్నరవద్యముల ననువదించుటకు నారున్నర దస్తాల కాగితములను దగులబెట్టు, "అయ్యో! మఱియొక యర దస్తా యున్నచో నా బదవ పద్యము పూర్తి యయ్యెడిదె" అని ఏడ్చెడి వాడు కవియా? వాడు భాషాభిమానిగావచ్చును, కాగిత నిర్మాణ యంత్రములు (పేపరు మిల్సు) పోషకుడుగావచ్చును, దెక్రోహిహుతగాక తప్పనా పైగ విశ్వవిద్యాలయమువారు దానినిబ్రబంధింపలేదని, ప్రభుత్వము వాడు గూడ దాని మహత్తను గుర్తింపలేదని పొక్కును ఒకవేళ ప్రచరించినచో విశ్వవిద్యాలయము వారే "ప్రియానివర్సిటీ'కో లేక "బి. ఏ." కక్కుకో పాఠ్య గ్రంథముగా నిర్ణయింపలేదని దూషించును ఈ పనికార్యమును సాధించినందుకు గాను తనకు సన్యాసకుల నేర్పాటు గావింపుదని మిత్రుఁడు వేడించును. వాని కావ్యము పాడుగాను! వీనిస్వార్థము ఱుగ్గిగాను! కవి యంతటి స్వార్థపరుడుగలడా? వీని స్వార్థమే వీనిని దరిద్రుని గావించినది. ఒక్క పద్యము వ్రాయువాడు గూడ దాను మహాకవి ననుకొనును. తనకు రావలసిన కీర్తి రాలేదేయని మథనపడును. యశః కంయాతి కవి యనుకొను వానికెల్ల నా జన్మ నిద్దము, ఊ ఊ, కవులను స్మరించి స్మరించి నానాలుక యపవిత్రమైపోయినది. నాయనలారా! వాణీదాసు డేడ్చుచున్నాడు కాలవాయ్యలు కున్కు చున్నాడు. నేటికి జాలును, ఇక నెలవు

(సైలిసాకికి అనుసృతి — భావములు స్వతం — రచయిత)

సత్యంఆగ్రహించింది!

గన్నిశెట్టి వెంకటేశ్వరరావు

సత్యం ఆగ్రహించింది
సమరశంఖం పూరించింది
తెల్లనాడు నాలుచెరగుల
తీరినిల్చిరి ధీరులంతా
ప్రజాస్వామ్యం మార్కు పాదుషాల
పదునారేళ్ళ (నిరంకుశ) పాలనలో
మండిపోయె ప్రతి గుండె భగభగమని
ఆకాశం బంధేధరలు
అశాంతినింపెను ప్రతుకుల
తరిగిన నీతి, పెరిగిన అన్యాయం
పస్తుల బాధ కిస్తుల గోల, లంచ
గొండితనం
భరించలేమని - తరించువారే లేరని
నియంతల నిరవధికం
నిరసిస్తూ ప్రజలంతా
విసుగెత్తిన జనమంతా
తెగించి దిగారు రంగంలోనికి
రైతు, కూలీ, శ్రామికజీవులు
చేసిన కష్టం చెల్లిపోయిన
వ్యథార్థ జీవులు
శుద్ధార్తులంతా -
సమరశంఖమును పూరించిరి
ఇది మహోద్యమం
విది జయించితీరును తథ్యం
బహుపరాక్ పాదుషాల్లారా!
ప్రజావాణిని నిరసించిన
పతనం తప్పదు కబడ్దార్
ప్రజాశక్తి పాతుపతం!
నిరంకుశత్వం నిర్మూలం బగునిక
సత్యం ఆగ్రహించింది
సమర శంఖం పూరించింది.

అమరకవి గాలిబ్

ఎప్పుడో 1824లో, ఎక్కడో మంచుతో కప్పబడిన మాస్కోలో, రష్యన్ నాయకులు మొట్టమొదటి పాఠిగా ప్రసిద్ధ ఉదూదూ కవిత్వపు రచనలను తెలుసుకొన్నారు. ప్రఖ్యాత భారతీయ కవి ఉర్దూ కవితా పిత అయిన మీర్జా గాలిబ్ రచనలకు రష్యన్ అనువాదాలు "ప్రాచ్య సంపుటి"గా ప్రచురింపబడ్డాయి ప్రఖ్యాత రష్యన్ అనువాదకులు ఎమ్. క్లియాగిన - కాంద్రాటియేవా వాటిని అనువదించారు.

పిరదౌసి, అయ్యామ్, నిజామి, సాది మొదలైన కవులు రచించిన అద్భుతమైన పర్షియన్ కవిత్వంతో పరిచయమున్న రష్యన్ పఠకులు అత్యంత నూతనమూ, అద్భుతమూ, గంభీరమైన భావము గల గాలిబ్ కవిత్వాలన్ని చూసి ముగ్ధులయ్యారు. రష్యన్ పాఠకులకు అది కొత్త రష్యాలో గాలిబ్ రచనలుబొందిన మన విజయాన్ని ఎలావివరించగలం? అని ఎంత ప్రభావం కలిగిందామో ఎలా చెప్పగలం? మొట్టమొదటి విషయం అయన రచనలు గొప్పకళాకారుని, అద్భుతయ భావాలుగల మేధావిని ప్రతిబింబిస్తాయి. ఆయన కవిత్వం నిజమైన రమణీయతతోను, కొత్త దనంతోను సూక్ష్మమూ, ఉదారమూ అయిన సౌందర్యంతోను నిండివుంటుంది జీవితానికి వేదాంతార్థము చెప్పడంలో అతి నిర్మలమయి వుంటుంది దాని లోటులను మనం తొందరగా తెలుసుకోవడం శేరికగాదు. కాని, గాలిబ్ రచనలను మనం తరచి చదివినకొద్దీ అవి మనలను ముగ్ధులను చేస్తాయి. హృదయాలను కదిలించుతాయి.

జీవిత ఆనందం

మీర్జా గాలిబ్, శ్రేష్ఠమైన పరియన్ ప్రామాణిక కవిత్వంలో పెరిగాడు. అతని తొలి రచనలు పర్షియన్ భాషలో జరిగాయి, అయినప్పటికీ, ఇంకా చిన్న వయస్సులోనే తన జాతీయ భాష అయిన ఉర్దూలో రచనలు సాగింపదడానికి ఉద్యమించాడు. అతడు రచించిన 'దివాన్' అత్యల్ప కాలంలోనే అతనికి కీర్తిని, ఉత్తమ ప్రామాణిక ఉర్దూ కవిత్వంలో స్థానాన్ని సంపాదించి పెట్టింది. పర్షియన్ ప్రామాణిక గ్రంథాలలోని ఘనతనంతనూ జీర్ణం చేసుకున్న గాలిబ్ ఆ పాత సమానాలను గుర్తిగా అనుసరించలేదు. నూతనస్ఫూరణలతోను, భావాలతోను, ఉర్దూ కవిత్వాన్ని ప్రతిభావంతం చేశాడు. ఎర్షాద్, షిరీన్, లైలా - మజ్నూ లాంటి వాటిని పూర్తిగా నూతన భావాలతోను, జీవితం పట్ల నిజమైన హనవ దృక్పథాలతోను, ప్రేమ ఆనందంతోను నింపాడు. సూఫీలోనున్న మాయా సిద్ధాంతాన్ని అతిగమించి జీవితంలో సౌఖ్యంకోసం, ఆనందంకోసం, వెలుగుకోసం విశ్వసించాడు. మానవులు సుఖపడడానికే జన్మించాడని అతడా బహిక ఆనందం నుంచి దూరం కాకూడదనిఆయనప్రకటించాడు.

ఆ కాలంలోని అభ్యుదయ భావాలకు లేని పాంథిక ప్రాముఖ్యత, సంపూర్ణమైన ఆలోచన గాలిబ్ కవిత్వంలో వున్నాయి. ఉదాహరణకు, సహనం, మానవత్వం, శ్రమశక్తిని స్తుతించడం ఇవన్నీ గాలిబ్ ప్రపంచ దృక్పథంలో ప్రతిబింబించాయి. అత్మ సౌందర్యం కావాలని ప్రబోధించాడు. నూతన భావాలను రేకెత్తించాడు. బౌద్ధాన్ని ఆహ్వానించాడు.

ప్రజా ఉద్యమంపట్ల సానుభూతి

తన దేశం కష్ట దశలోనున్న కాలంలో గాలిబ్ జీవించాడు. ఒకప్పుడు అత్యంతశక్తి వంతమైనదిగావున్న మొఘల్ సామ్రాజ్యం శిథిలమవుతున్న రోజులవి. అలాంటి రోజులలో దక్షిణాన్లకొంది చిన్నచిన్న సంస్థానాలు బ్రిటిషు వారి దండయాత్రకు గురి కాబోవ్చాయి భారతీయులలో సోదరభావం నెలకొల్పబడాలనే కోరిక అభ్యుదయవాదులైన నాయకులకు కలిగింది. విదేశీ దండయాత్రాపదులపై ద్వేషం పెరిగింది. అదిబలపడింది ఇవన్నీ గాలిబ్ రచనలలో ప్రతిబింబించాయి. 1857 భారత విప్లవంలో గాలిబ్ స్వయంగా పాల్గొనకపోయినప్పటికీ, దానివల్ల ఆయనకు సానుభూతి వుంది. దానినత్వానికి వ్యతిరేకంగా పోరాడిన సైనికులను గురించి, వారి ఐక్యతను గురించి ఎంతో ఉద్వేగంతో చేసిన వర్ణనలు ఆయన డైరీలో మనకు కనిపిస్తాయి. ఆ తిరుగుబాటు అణచివేయబడిన తదనంతర బ్రిటిషు సైనికులు చేసిన అత్యాచారాలను గురించి ఆగ్రహంతోను ద్వేషంతోను గాలిబ్ వ్రాశాడు. అవి చదువుతూ వుంటే అతనితో పాటే ఆ బాధను మనం కూడా అనుభవిస్తాం. దేశభక్తుడైన ఆయన, తన దేశం ఐక్యతతోను స్వతంత్రంగాను వుండాలని ఆశించాడు. అతని రచనలు చదువుతూవుంటే, దానినత్వం వల్ల బాధపడుతున్న భారతీయుల భావాలను అనుభూతులను మనం అర్థం చేసుకుంటాము.

ఉన్నతముస్లింకుటుంబంలోజన్మించినముస్లిం జనప్రతినిధి గాలిబ్ మతతత్వాన్నిగాని హిందూ విభేదాన్ని గాని పాటించలేదు. హిందువులో ఆయనకు చాలా మంది మిత్రులున్నారు. ఆయన ఒక లేఖలో యిలా వ్రాశాడు. "నేను ముస్లిమ్ వైనా హిందువువైనా నేను గౌరవిస్తాను ఇపుడూ నా బోధనలనే భావిస్తాను. ఎందుచేతనంటే మనమంతా ఒక దేశపు ప్రజలమే. దీన్ని గురించి బుద్ధిలేమి చెప్పినా నేను లెక్కచేయను" మతమనేగోడలులేని ప్రపంచ భాతృత్వంనెలకొల్ప బడాలనే తృష్ణయే గాలిబ్ కవితాంతకు కథా వస్తువు.

సోవియట్ యూనియన్‌లో ప్రాచ్యభాషా పరిశోధకులు గాలిబ్ రచనలు అనువదించడంలోను, అధ్యయనం చేయడంలోను నిమగ్నులై వున్నారు. 1961 లో యువక సోవియట్ పండితుడు ఎ. గవరోవ్, గాలిబ్ జీవితంపైన, ఒక థీసిస్‌ను సమర్పించాడు.

ఈ నాడు లక్షలాది సోవియట్ పాఠకులకు, భారతీయ మహాకవిమైన మీర్జా గాలిబ్ గీతాలు పరిచయమయ్యాయి, వారు వాటిని ప్రేమిస్తారు.

హైద్రాబాదులో గోపిచంద్ సంస్మరణ కార్యక్రమ సంఘంవారు ఏర్పాటు చేసిన సభలో, కేంద్ర సాహిత్య అకాడమీ, శ్రీ త్రిపురనేని గోపీచంద్ రచించిన "పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా"కు ఇచ్చిన అవార్డును శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గోపీచంద్ గారి సతీమణి శకుంతలాదేవిగారికి అందజేసినప్పటిచిత్రం. (29-3-64) ఈ సభకు శ్రీ రావి ధర్మారావుగారు అధ్యక్షత వహించారు.

కథానిక

'పగలు - వగలు'

శ్రీ గెడ్డాపు నారాయణమూర్తి

"నువ్వుపట్టిన కుందేటికి మూడేకాళ్ళా అక్కడికి నీదేవిరి నిర్ణయమా? ఎవరెలాంటి సలహాలు చెప్పినా అవన్నీ గాలికి వదిలెయ్యాల్సిందేనన్నమాట. ఇవతలివాళ్ళు ఎందుకు చెప్తున్నారనైనా ఆలోచించ నక్కర్లేదు ఇంక నువ్వొక్కర్తెవే తెలివైన దానవు. మిగతావాళ్ళు కాకుండా పోయారుకదూ? ఏమైనా నీవైపు కరెంటు నడవలేదు గీతా ఇంతకూ ఎందుకు చెప్తున్నామో నువ్వుకూడాకొంచెం ఆలోచించడం మంచిది. మరీ అంతమంకు పట్టుపట్టకు. అతను నిన్ను చూడ్డానికి ఈ రోజే వస్తున్నాడు. నిద్దరగాపుండు" తల్లి ఖచ్చితంగా చెప్పింది తుదిసారిగా.

బొమ్మలా కూర్చుంది గీత సోఫాలో. గెడ్డం కిందపున్నచేయి చిక్కుచిక్కుగా మంటూన్నలామె అరాటానికి చిహ్నం పీటపీట మంటున్నలామె ఆ వేదనకు ప్రతిబింబం. భవిష్యత్తును గూర్చి తానెన్ని బంగారు మేడలు కట్టుకుంది. అవన్నీ పేకమేడలై కూలిపోవల్సిందేనా అనర్హ్యదమవు దామనుకుంది. విశ్వసాహిత్య మందపంలో ప్రతిష్ఠించాల్సిన ఆంధ్ర సాహిత్యం తన చేతి మీదుగా సృష్టిద్దా మనుకుంది. అవన్నీ ఏమైపోవాలి?

అతనికి డబ్బుంటే ఉండవచ్చుగాక! వ్యాసాపారంమీద విదేశాలకు వెళ్తే వెళ్ళవచ్చుగాక! దానితేం అంతా శోషగ్గావుంది. కాని అతడు మాత్రానే హృదయమంటుందన్న గ్యారంటీ ఏమిటి? తమ కథల్లో స్పష్టించిన ఉన్నతమైన భావుకుని తనకు భర్తగా కావాలని వేయి విధాలా కోటిగొంతులతో కోరుకుంది. తన కోసం త్యాగం చేయవలసినవాడు కావాలి, తనంటేపడి చచ్చేవాడు రావాలి. గుండెల్ని తీసి తన పాదాలముందు పరిచేవాడు దొరకాలి.

ఇవన్ని ఈ వచ్చేవాడిలో వున్నాయా? అసలింతకీ యింతదబ్బున్నవాడూ, యిలా తెగబడి ఏదేశాలకు వెళ్ళనవాడూ అక్కడ ప్రేయురాల్ని వెదుక్కోలేదన్న హామీ ఏమిటి? ఇంత అనుభవం సంపాదించినవాడు దేవుడు మేలు చేస్తే అసలు యువకుడేనా? యిలాంటి వెధవ సంబంధం కోసమేనా తన తల్లిదండ్రులు గంగా పెద్రు లెత్తుతున్నారు.

అంతవరకూ గదిలో ఒక మూల రేడియో ట్యూన్ చేస్తూ ఫ్లవర్‌వేజ్ ప్రక్కన నిల్చుని, భార్య మాటల్ని విని, కూడు రుచాల్ని ఆమె ముఖంమీద చదివి నిశ్చల్లుగా వున్న తండ్రి మెల్లగా కూడుదు దగ్గరకు వచ్చాడు. అప్యాయంగా ఆమె తల నిమురుతూ అన్నాడు. "ఇన్ని ఇట్లా ముద్దూ ముచ్చటగా పెంచి, పెద్దచేసిన తల్లిదండ్రులు పెళ్ళికు వచ్చినరికే, నీ అభిప్రాయికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తారని నువ్వెందు కనుకున్నావో నాకు అర్థం కాలేదు. శాశ్వతంగా నిన్ను వరకంలోనికి త్రోసెయ్యదలంపుకుమాత్రంయిష్టమా? నిన్ను కని పెంచి, పెద్ద చేసి విద్యాబుద్ధులు గరిపిస్తున్న తల్లిదండ్రులుగా మాకుకూడా కొంత బాధ్యత వున్నదని అంగీకరిస్తావా? నువ్వు మరికొంచెం దీర్ఘంగాఆలోచిస్తే నీ మెలాంటిముఖంచెంమీద వున్నామో నీకు బోధపడుతుంది కుర్రవాడు యోగ్యుడు, బుద్ధిమంతుడు దక్కడు దక్కడు పడుపుకున్నవాడు, మంచిభావాలు కలవాడు, అన్నివిషయాలూ ముఖాముఖీని అచ్చిరంగా తేల్చుకున్నానుకూడా, నువ్వు ఆఅనర్హ్యత చదువుకోవచ్చు, పుస్తకాలు రాసుకోవచ్చు, నీ భావాలు నువ్వుంచుకోవచ్చు దానికి అతను అడ్డురాడు. అంత వరకూ చెప్పి కూడుదు ముఖంలో హారేరంగుల వైపు చూశాడు ఆ తండ్రి.

దీని గీతకు మరింత చిరెత్తింది "చూశారా లున్ని మరకులకూ అతను అంగీకరించాడంటే అతను నాకున్న పేరునుచూసి మోజుపడుతున్నాడు. అలాంటివాడు కాదు నాక్కావల్సింది. నన్నుచూసి యిష్టపడేవాడు నాకుకావాలి. అసలు నాకీసంబంధంవద్దు. వద్దు' అంది ఆవేశంగా పొంగివస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగుకుంటూ.

ఈ సమస్యను యింతవరకూ సాగదీయడం ఆ తండ్రికి కష్టం కల్గించినట్లుంది "అసలు మనిషిని చూడకుండా, అతనికి హృదయముందో, అతను దేన్నిచూసి యిష్టపడుతున్నాడో నీ కెలాతెలుసు? అన్నీ పిలోసువ్వే ఊహించుకొని లేని వ్యతిరేకతను పెంచుకుంటే ఎలా? అతను సాయంత్రం వస్తున్నాడు చూడు. నచ్చకపోతే చెప్పు" అంటూ చురుగ్గా అవతలికి పోయాడు.

"సిఖర్మ. యిప్పటికే ఎన్నో సంబంధాలు త్రిప్పికొట్టాపు యిక సంబంధాలు తేవడం మావల్ల కాదు. నీతలరాత ఎలాగుంటే అలా తగలడనీ" అంటూ తల్లి చోనికి వెళ్ళిపోయింది.

అవతల కొంపమునిగిపోయే కాలేజీ కార్యక్రమాలు తనకోసం తేలిగ్గా పూర్చు న్నా ఇక్కడ ఈ సంత తప్పలేదు. ఈ పోట్లాటతో గీత మనసు కదిలింది ఆమాయకమైన ఆ లేత హృదయం గాలికి కొట్టుకున్నట్లు రెప రెప లాడింది. కొత్త విషయాలు తెలుస్తున్నాయ్, కొత్త రకం అనుభవిస్తుంది. ప్రపంచాన్ని మరింతకొత్తగా అర్థంచేసుకుంటున్నది. పొడుపం. పట్టుదల పట్టి పూవగా డ్రెస్సింగ్ రూమ్‌కేసి నడిచింది.

ఆ సాయంత్రం కాలేజీ యూనివర్సిటీ వుంది. సుధాకర్ అనే ఒకగొప్ప ఉపన్యాసకుని స్టూడెంట్ కమిటీ యిన్వైట్ చేసింది తనే స్వయంగా అతనితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపింది. తను కమిటీ కార్యదర్శికాబట్టి ఆ బాధ్యతలు తనే స్వయంగా చూసుకోవాలి పైగా అతన్నే తమ 'విద్యార్థి నీక్లబ్' కు ప్రారంభోత్సవం చేయమని కూడా ఆహ్వానించారు. అయన సంతోషంగా అంగీకరించాడు అయన దస్తూరి ముత్యాల మూటలు, మెరుగులు. ఆ దస్తూరిని బట్టి ఆయన హృదయాన్ని గూడా వూహించుకోవచ్చు. యింత చక్కని దస్తూరి గలవాడిది. ఇంత సరళమైన, మధురమైన భావ గలవాడిది ఎంత మంచి హృదయమో? అమ్మరంతోనో - వెన్నతోనో పోల్చవచ్చు కాబోలు.

ఇటువూహించుకుంటూ వార్షికోత్సవ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించడానికి, సుధాకర్‌ను ఆహ్వానించడానికి చక్కగా ముస్తాబుచేసుకుని బయలుదేరింది. అందం విరజిమ్మే హరివిల్లులా వచ్చే ప్రాణుల్నిలేపే పిల్లగాలిలా, పద్మగంధాలా.

గీత మెట్లుదిగి కాస్టార్టు చేసుకునేట్టంటే సరిగ్గా అదేసమయంలో ఎదురుగావున్నహోటల్ మీద లాడ్జింగ్‌బాగంలో స్థంభానికి చేరబడిన ఒక యువకుడు అతినిశితంగా అపెనతతను, హుందారనాన్ని, వయ్యారాన్ని పరిశీలించాడు

వీధి చివరి మలుపు తిరిగే వరకూ కాదు కేసేదూసి గర్వంగా ఒక్కసారి నవ్వుకున్నాడు. "బాపుంది. అందానికి అందం. పెంకితనానికి పెంకితనం" అనుకుంటూ బోయ్ తెచ్చిన కాఫీ త్రాగి టవల్, సోప్ తీసుకుని బాత్‌రూమ్‌వైపు దారితీశాడు.

* * *

కాలేజీ అంతా విద్యుత్తు కాంతిమయమై వెలుగుతోంది. రంగు రంగుల దీపాలతో నింగారించుకుంది. అందంగా తోరణాలతో, మహాపురుషుల పేరిట గేట్లతో అలంకరించుకుంది. కిక్కిరిసిన జన సమ్మర్దంతో అవరణంతా అలరారుతోంది.

సుధాకర్‌కు స్వాగతం చెప్పడానికి సిద్ధంగా ప్రిన్సిపాల్, హెడాఫ్ డిపార్ట్‌మెంట్లూ, స్టూడెంట్ కమిటీ ప్రెసిడెంట్ సెక్రటరీలు, ఆ వెనక ప్రొఫెసర్స్, లెక్చరర్స్ వరుస క్రమంలో నిల్చున్నారు. గేటుకు రెండు వైపుల స్కౌట్ ఎసిసి, యన్‌సిసి, యూనిఫారమ్‌లో బారులు తీర్చివుంది. అందర్నూ సుధాకర్ కోసం అత్యంత ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

ఇంతలో ఏడుగు లాంటి వార్త మోసుకొచ్చార్కు. స్టేషన్‌కు వెళ్ళిన విద్యార్థి బృందం, వారికి నాయకత్వం వహించిన లెక్చరర్లూను 'మెయిల్'లోసుధాకర్ దిగలేదన్నదిఆ వార్తలో సారాంశం. అందరి నెత్తిమీద పిడుగు పడ్డట్టయింది.

అలా జరగడానికి వీల్లేదన్నారు అతన్ని గూర్చి తెలిసినవాడు. అతను మాట తప్పని వ్యక్తి. అదు నూరైనా, నూరు అరైనా కాలమే నిలిచి పోయినా, టైమ్‌కు హాజరవ్వాల్సిన పంక్చువల్ మనిషి అతను. కాని ఇవ్వాళ ఎందుకు జరిగింది ఈ పొరబాటు అయిదు గంటలకు వంక్షన్ ప్రారంభం కావాల్సి వుంది. యిప్పుడు నాలుగైంది.

ఇలా కారణాలు అన్వేషిస్తున్నంతలో గేటు వద్ద టాప్సీ ఆగిన శబ్దమైంది. అందరూ విస్తుపోయి చూస్

నేటి ప్రపంచం

బ్రెజిల్లో అమెరికా సామ్రాజ్యవాదులు ప్రేరేపించిన విద్రోహం

దేశంలో కొద్దిపాటిగా అయినా అభివృద్ధికర సంస్కరణలను ప్రవేశపెట్టి, అంతర్జాతీయ వ్యవహారాల్లో కొంత మేరకు తటస్థవిధానాలవైపు మొగ్గుచూపుతున్న ప్రభుత్వం జోవోగౌలార్ట్ అధ్యక్షతక్రింద బ్రెజిల్లో ఏర్పడటం అమెరికా సామ్రాజ్యవాదులకు మొదటినుండీ కంటకంగానే ఉంది. ఈ ప్రభుత్వాన్ని ఎలాగయినా పడగొట్టాలనుకున్నారు

పేరి దుస్సంకల్పం ప్రస్తుతానికి నెరవేరినట్లు కనపడుతుంది. బ్రెజిల్ సైన్యంలోని అభివృద్ధి నిరోధక, విద్రోహవర్గాలు కొన్ని మొన్న తయగుబాటు చేశాయి. గౌలార్ట్ అధ్యక్షస్థానాన్ని వదలిపెట్టి పోయాడు. ఆయన దేశాన్నే వదిలిపోయారని వార్తలు వెలువడ్డాయి. పార్లమెంటు అధ్యక్షుడు మిషిలి తాత్కాలిక అధ్యక్షుడుగా వచ్చి స్వీకారం చేశారు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ వెంటనే ఆయనకు అభినందన సందేశాలు పంపారు. ఈరెండు దేశాల మధ్య సంబంధాలు ఇక బలపడగలవని గట్టిగా నమ్ముతున్నానని ఆయన తన సందేశంలో తెలిపారు.

"దేశాన్ని కమ్యూనిజం నుండీ, కల్లోలం నుండీ కాపాడేందుకే" తాము తిరుగుబాటు చేసినట్లు విద్రోహ నాయకులు చెప్పుకొన్నారు. కాని, బ్రెజిల్లో కమ్యూనిస్టు పార్టీపై నేటికి నిషేధం ఉందన్న విషయాన్ని గమనిస్తే ఇవి వట్టి మోసపు మాటలనేది స్పష్టం అవుతుంది.

తిరుగుబాటుకు అసలు కారణాలేవనీ, వారి లక్ష్యం ఏమిటి. అనేది ఇంచు మించు తిరుగుబాటు ప్రారంభమయిన సమయంలోనే గౌలార్ట్ ఒక ప్రసంగంలో బయట పెట్టారు. తన ప్రభుత్వం చేపట్టినవిధానాలకువ్యతిరేకంగా అంతర్జాతీయ నూనె గుత్త వ్యాపార వర్గాలు దేశమంతటా తీవ్రమయిన ప్రచారం సాగిస్తూ కుట్రలు పన్నుతున్నారనీ, దేశంలోని కొన్ని స్వార్థపర వర్గాలు ఇందులో వంతకలుస్తున్నారనీ, అయన ఈ ప్రసంగంలో తెలిపారు. ఇందుకు వారు డబ్బు విపరీతంగా ఖర్చు పెడుతున్నారని అయన అన్నారు. దేశంలోని నూనె పరిశ్రమ జాతీయకరణకు మొదటి పెట్టుగా, ప్రభుత్వ నూనె వ్యాపార సంస్థ నొకదానిని గౌలార్ట్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసి, నూనెఖని పరిశ్రమపై దానికి గుత్తాధికారాలను కలిగిస్తూ ఉత్తరువు జారీచేసింది. అంతేకాదు. ప్రభుత్వ ఆధ్వర్యాన జాతీయనూనె పరిశ్రమను నిర్మించేందుకు కూడా తగుదర్యలను తీసుకోనారంభించింది.

ఇదే సమయంలో, పరిపాలనారంగంలో ప్రజాతంత్ర విధానాలను ఇంకా ఎక్కువగా ప్రవేశపెట్టాలనే అభిలాషనూ, కమ్యూనిస్టు పార్టీపైనున్న నిషేధాన్ని తొలగించాలనే ఉద్దేశాన్నికూడా గౌలార్ట్ ప్రభుత్వం తనపరచింది.

ఇవి సామ్రాజ్యవాద, గుత్తవ్యాపార వర్గాలకు ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదులకు సహింపరానివనేది వేరే చెప్పనక్కరలేదు. అందుకే, ఇటువంటి విధానాలను చేపట్టిన తన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఈ వర్గాలు, దేశంలోని అభివృద్ధి నిరోధక వర్గాలు కలిసి కుట్రలు ప్రారంభించారని గౌలార్ట్ పెల్లడిచేశారు.

దక్షిణ అమెరికా దేశాలు అన్నింటిలోనూ ఒక పెద్ద బలహీనత కనబడుతుంది. ఆ దేశాలలోని సైన్యాలపై ప్రభుత్వాలకు అంతగా పట్టులేదు. ఆ-దుచేతనే, అమెరికా సామ్రాజ్యవాదులు, ఆయా దేశాలలోని సైన్యాధికార వర్గంలో కొంత భాగాన్ని కొనివేసి, వీటికి మాటికి తిరుగుబాటులను నడిపింత గజుసతున్నారు. ఇప్పుడు బ్రెజిల్లో సూ అంతే అయింది.

విద్రోహులు అధికారంలోకి రాగానే కమ్యూనిస్టుల విధ్వంసక చర్యలను అరికట్టడం అనే పేరిట, దేశంలోని అభివృద్ధికాముక వర్గాలపై క్రూర నిర్బంధచర్యలను ప్రారంభించారని అప్పుడే వార్తలు వెలువడ్డాయి

విదేశీ సామ్రాజ్యవాద గుత్తవ్యాపారవర్గాల పీడనమండి క్యూబా వీరప్రజాతీకం సంపూర్ణ విముక్తి సాధించి, సోషలిస్టు రాజ్యాలగాన్ని ఏర్పరచుకొన్నది మొదలు, దాని ప్రభావం తక్కిన దక్షిణ అమెరికా దేశాలపై ప్రసరించకుండా అరికట్టడం కోసం అమెరికా సామ్రాజ్యవాదులు తమ సర్వశక్తులు కృషిచేస్తున్నారు. "అభివృద్ధికోసం సమైక్యత" అనే పథకాన్నాకటి మునుపటి కెన్నడీ ప్రభుత్వం ఇదుకోసమే రూపొందించింది.

కాని, అమెరికా పాలకవర్గం ఆశించిన ఫలితాలు అంతగాచేకూరడం లేదనేది మొదట్లో తేలిపోయింది. దక్షిణ అమెరికా దేశాలప్రజలు క్యూబా ఆదర్శంతో ప్రభావితులవుతున్నారనీ, వారి ఒత్తిడి ఎలితంగా, కొన్ని ముఖ్యమయిన దేశాల్లో అక్కడి ప్రభుత్వాలుకొద్దిగా అయినా అభివృద్ధికర విధానాలు చేపట్టే, స్వతంత్ర పథంపై మొగ్గుచూపక తప్పడంలేదనీ, అమెరికా సామ్రాజ్యవాదులు గుర్తించకతప్పలేదు "ఈ అభివృద్ధికోసం సమైక్యత పథకం విఫలమయింది దక్షిణ అమెరికా దేశాల్లో అదిచాలా ఆనవుల పరిస్థితులను తెచ్చిపెట్టిందని అనుకోడానికి కూడా ఆధారాలున్నాయ" వి. బ్రాసిలోని దక్షిణ అమెరికా ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం కార్యదర్శి జాన్ అంటోనియో మిమోట్రి ఇటీవల ఒక విలేకరితో తెలిపారు

అర్జెంటైనా, బ్రెజిల్ మొదలయిన కొన్ని దేశాల్లో ఇంచుమించు పూర్తిగా అమెరికావారి చేతుల్లో ఉన్న సూనె పరిశ్రమలను జాతీయం చేసేందుకు ప్రాథమిక చర్యలను ఆయా ప్రభుత్వాలు ఇటీవల తీసుకోవడం, అమెరికా పన్నాగాలు అంతగా పాగడంలేదనేందుకు ప్రబల నిదర్శనాలు

ఇక ఈ పద్ధతి లాభంలేదని, అభివృద్ధికర పంథాపై మొగ్గుచూపే ప్రభుత్వాలను "తిరుగుబాటులు"ద్వారా కూలద్రోయడమే సరియయిన మార్గమని అమెరికా పాలకవర్గం నిర్ణయించుకున్నట్లు బ్రెజిల్ పరిణామాలనుబట్టి అనిపిస్తూంది

ఈ చూపుక పంథావల్ల తాత్కాలిక విజయాలు లభిస్తే లభించవచ్చు. కాని, దక్షిణ అమెరికా దేశాలను తమ చెప్పుచేతల కింద అట్టిపెట్టుకోగల రోజులు ఇంక అస్తే లేవనేది బ్రెజిల్లోని నేటి పరిస్థితిని గమనించినా స్పష్టమవుతుంది. ఆ దేశంలోని బలీయమైన కార్మిక సంఘాలు విద్రోహులను ప్రతిఘటించడానికి. గౌలార్ట్ ప్రభుత్వ విధానాల పరిరక్షణకై పోరాడేందుకూ నిశ్చయించుకున్నట్లు వార్తల వలన తెలుస్తూంది. దేశంలో అప్పుడే సమ్మెలు ప్రారంభమయాయి. తుది విజయం ఈ విప్లవ శక్తులదే అని వేరే చెప్పనక్కరలేదు.

— మోహన్

జనసంఖ్య తగ్గుతున్నందుకు అమెరికా కంగారు

అమెరికాలో జనసంఖ్య ఇటీవల బాగా పడిపోయింది. అని అమెరికా పత్రికలు ఎక్కడలేని కంగారూ ప్రకటించాయి.

15-44 సంవత్సరాల మధ్య వయసుగల ప్రతి వేయిమంది స్త్రీలకు 1957లో 122 మంది చొప్పునఉన్న జనసాలరేటు, 1968 లో 1109 పడిపోయిందనీ, ఈ రేటు ఇంకా పడిపోయే సూచనలు కనబడుతున్నాయనీ 'యు యస్. న్యూస్ అండ్ వరల్డు రిపోర్టు" అనే పత్రిక ఇటీవల ప్రకటించింది. దీనివల్ల 1970 నాటికి అమెరికా జనాభా, అనుకున్న దానికన్నాఎనభై లక్షలు తక్కువగా ఉంటుందని ఈ పత్రిక తెలిపింది.

జనసాలరేటు ఈ విధంగా తగ్గిపోవడానికి కారణాలనుకూడా ఈ పత్రిక తెలిపింది.

"బుటుంబ పోషణభారమే ఖర్చు విపరీతంగా పెరిగిపోవడం ఇందుకు ప్రధాన కారణమని పరిశోధనలవల్ల తేలింది. అనేక బుటుంబాల విద్యలకు ఉన్నత విద్య అనేది అందరాని ఫలమయిపోయింది. మరొక వైపు ఉన్నత విద్య లేనిదే మంచి ఉద్యోగాలు దొరకవు", అని ఈ పత్రిక వివరించింది.

జనసాలరేటు పడిపోడానికి మరొకకారణం కూడా ఈ పత్రిక తెలిపింది. సంతానం ఎక్కువయితే ఇళ్ళు పెద్దవి కావాలి, అమెరికాలో ఇళ్ళ అద్దెలు ఎక్కువ. అంతేకాదు. ఆహార పదార్థాలూ, బట్టలూ, అన్నీ ఎక్కువ అవసరమవుతాయి.

మరొక ముఖ్యకారణం కూడా ఉన్నదని ఈ పత్రిక తెలిపింది "పెద్దవారిలోకన్నా యువతీయువకుల్లో నిరుద్యోగం ఎక్కువగా ఉంది దీనివల్ల వయసు ముదిరిన తరువాతగాని పెళ్ళి చేసుకోలేక పోతున్నారని ఈ పత్రిక వెల్లడి చేసింది.

భూలోక స్వర్గమని పెట్టుబడిదారీ వర్గాలు తెగ ప్రచారంచేసే అమెరికాలో సామాన్య కుటుంబాల జీవనం ఎంత దుర్భరంగా ఉందో. చివరకు యవ్వనంలో పెళ్ళిచేసుకోవడంకూడా ఎలాదు స్తరమవుతుందో ఈ అమెరికా పత్రిక ప్రకటించిన వివరాలనుబట్టివిశదమవుతుంది. ప్రజాజీవితావసరాలను నిర్లక్ష్యంచేసి. యుద్ధ పరిశ్రమలపైనే ప్రధానంగా కేంద్రీకరిందడం, ప్రజాజీవితంలో ఎటువంటి విషమ పరిస్థితులను తెచ్చిపెట్టగలదో దీనివల్ల స్పష్టమవుతుంది.

ఇటలీలో ప్రజాందోళన కార్యక్రమానికి కమ్యూనిస్టుపార్టీ చొరవ

ఇటలీ దేశంలో ప్రభుత్వ విధానాలను అర్థికాభివృద్ధినీ, ప్రజల జీవనస్థాయి పెరుగుదలనూ, సాధించగల మార్గాలవైపు మళ్ళించేందుకు పెద్ద ఎత్తున ప్రజాందోళన కార్యక్రమాలను ప్రారంభించడానికి ఇటలీ కమ్యూనిస్టు పార్టీ సర్వసన్నద్ధమవుతూంది. ఇందులో భాగంగా పార్టీ ఇటీవల ప్రజలకు ఒక విజ్ఞప్తిని ప్రకటించింది. దేశంలోని గుత్తపెట్టుబడిదారీ వర్గాల సౌకర్యాలనూ, హక్కులనూ తగ్గించి, ఆ వర్గాలపై గట్టి అదుపులను పెట్టి, అర్థికాభివృద్ధినీ, ప్రజాజీవనస్థాయి పెరుగుదలనూ సాధించగల కొత్త విధానాన్ని చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండుచేస్తూ ఆందోళన జరపాలని ఈ విజ్ఞప్తిలో కమ్యూనిస్టు పార్టీ ప్రజలను కోరింది

పగలు - వగలు

(తవ పేజీ తరువాయి)

కుందో ఎప్పుడు మేలుకుందో తనకే తెలీదు అసలు తనకు నిద్ర పట్టిందన్నదికూడా అనుమానాస్పదమే. తెల్లవార్లు సుధనేమననులో నింపుకుంది. ఆలోచనలన్నీ అతని చుట్టూనే క్రమ్ముకున్నాయి అతనే తన సర్వస్వ మైపైర విహారం చేశాడు. ఈ నందరిలో తనసుచూడ వచ్చినవాడు. తన యింట్లోనే తన ప్రక్కగదిలోనే వుంటున్నాడన్న సంగతే మరిచిపోయింది. ధాయామాత్రంగానైనా వాణ్ణి తన పూహావతంలోనికి చేర్చుకోలేకపోయింది

భళ్లున తెల్లవారక ముందే లేచి కాలకృత్యాలు ముగించుకొని సర్వాలంకారశోభాయమానంగా కాలేజికి తరలివెళ్తున్నది. ఈ రోజు తనే స్వయంగా సుధాకర్‌కు స్వాగతం చెప్పుంది. ఎక్కువసేపు అతను తన వద్దనే గడపాళి. అతనికి సకల మర్యాదలూ తన చేతిమీదుగానే జరగాలి. నిన్నటిపల్లేకాదు. తను విద్యార్థినీ క్లబ్ ప్రెసిడెంట్.

వెళ్తూవెళ్తూ ముఖం త్రిప్పిన సందర్భంలో అప్రయత్నంగా ప్రక్కగదివైపు చూసింది. గది తలుపులు బార్లా తెరిచివున్నాయి. గది మధ్యలో మందం వుంది. దోమతెర రెండు అంచులూ ఎత్తివున్నాయి. చస్తేఅవైపు చూడకూడదనుకుంది.ఎందుకనో విపరీతమైనశోకత్వం కల్పించుకుంది. అలా అనుకున్నందుల్లవనే చూడగలిగిందేమో.

అతని తల్లిదండ్రులు వచ్చివెళ్ళి వారం పదిరోజులైంది. అప్పుడీహీరో 'రాలేడు.' అట్లో వాళ్ళదెంత బెట్టు. వాళ్ళ కెంత అహం. అసలు వాళ్ళ చూపులు నేలమీద వుండవు. నిజంగా యివన్నీ వాళ్ళకున్నాయో లేక వాళ్ళను గూర్చి తనే అలా వూహించుకుందో చెప్పలేము. కాని వాళ్ళు వచ్చి వెళ్ళిన దగ్గరనుండీ యిలా మండి పడిపోతున్నది.

అసహ్యంగానైనా గదివైపు చూసింది రేపేమైనా తను దెప్పడానికి తగినంత సామగ్రి దొరకదా అన్న సంబరంతో, ఆ పెళ్ళికొడుకు మందంమీద ప్రక్కకు ఒత్తిగిలి ఎదుకున్నాడు. ఒంటి మీద బనీను వుంది. చేతులమీద కాలువా వుంది. ముఖానికి టవల్‌కప్పుకున్నాడు. కనబడుతున్న చేతివ్రేళ్లు మాత్రం నాజూగ్గా, తామరకూడుల్లా అందంగా వున్నాయి. వెనుక భాగాన జుత్తు నవనాగరికంగా వుంది.

'పర్వాలేదు, సుందరాకాండే, అయినా మనకెందుకులే, దారే పోతున్న ముక్కూ-ముఖం తేరీని మగాళ్ళ నందర్నీ మొగుడుగా ఎలా భావించడం? ప్రతి తలమానిన వెధవనీ మొగుడుగా ప్రక్కన ఎలా నిలబెట్టుకోవడం" అనుకుంటూ వెగటుగా ముఖం ప్రక్కకు త్రిప్పుకుంది, రివ్వున వదుగు తీసింది. వీధి గేటువైపు.

దగ్గరుండే కొంపొందు నడుమూలలా మామిడి తోరణాలు, కాగితపు పూలతోరణాలు కట్టించింది. హాలును బ్రహ్మాండంగా డెకరేట్ చేయించింది. 'ప్రతి పనిలోనూ ప్రత్యేకంగా శ్రద్ధ వహించింది. హాలు గేటుకు అడ్డంగా రిబ్బన్‌వుంచి నిప్పులు వేలుంచింది. హాలులో కేరెమ్స్,చైర్స్ వున్నాయి, హాలు నలు మూలలా సోఫాలున్నాయి. వాటి వెనుకగా డ్రెస్ లైబ్రరి షెల్ఫ్స్ వున్నాయి. అన్నీ అత్యంత అదునికంగా అమర్చ బడ్డాయి.

దాదాపు పదిగంటలైంది. ఊళ్లో వున్న రాయల్ ఫేమిలీ లేడిస్ కల్చరల్ సొసైటీ మెంబర్స్, జంటిల్‌మన్, కార్లల్లోనూ, రిక్షాల్లోనూ, వచ్చారు. పదినిముషాల్లో ఆవరణంతా నేనాకలర్ దృశ్యంలా రంగుల్ని విరజిమ్ముతోంది సూర్యరశ్మి వారిమీద ప్రసరించి ఎలా నిప్తున్నది, అందరూ సుధాకర్ కోసం చేసే యుస్నంతలోటాక్సీవచ్చి వాళ్లముందు నిల్చింది

కారులోనుండి దిగుతూనే చిరునవ్వుతో అందరికీ వినయంగా నమస్కరించాడు సుధాకర్. ఈ పెద్దమనిషికి కష్టాలనేవి ఎలా వుంటాయో తెలపనేమో అనుకున్నాడు కొందరు యింత చిన్నవయస్సులో అంతటేసి పెద్దభావాలు ఎలా వచ్చాయో అని నిస్తుపోయాడు యింకొందరు. ఎన్నటికీ మానిపోని పెదాలమీద చిరునవ్వు కలకాలం నిలిచిపోయే ముఖంలో ఎంత వర్చస్సు ఎప్పటికీ చెరిగిపోని కళ్ళల్లో పలకరింపులు అతని బెంగాలీ పంచెకట్టు' సిల్కు లాల్చీ. ఒంటికి కప్పుకున్న సిల్కు బరీదైన కాశ్మీర్ శాలువా, కళ్ళకు గోల్డు కవరింగు స్పెక్స్, కరోనా టూరింగ్ హవాయి చెప్పుల్లు, చేతిలో గోల్డుప్లాక్ టిన్నూ, మరచిన మరపురాని మధుర స్వరూపం,

కళ్లు రెండూ అతనిమీదనే నిలుపుకొని తనను తానే పూర్తిగా మైమరచిపోయింది గీత 'ఇలాంటి పూజనీయుడు తను అరాధించటానికి దొరికితే, యిలాంటి మహనీయుడు తన జీవిత సహ భాగస్వామి అయితే. తన జన్మ సాఫల్యం కాదూ. అబ్బే తనకంత అదృష్టం ఎలా పడుతుంది. ఇదిగో యిలాంటి బోడి సంబంధాలు వస్తేనే సరిపోతుంది ఇతను గొప్ప జీనియస్ కావలసుకుంటే ఏ పార్శ్వల్లో తెచ్చుకోగలరు. యిలా తనలో తానే రకరకాలుగా భావించుకుంటూ సుధాకర్‌కు హారతిచ్చి స్వాగతం చెప్పింది గీత.

"చదువు, అడది వూళ్లేలడానికి కాకపోవచ్చు. ఉద్యోగాలు చేయనవసరం లేకపోవచ్చు, కాని కుటుంబంలో తిరిస్కరింపబడి, భర్తచే బహిష్కరింపబడి మగదిక్కు లేని ఆడదానికి తర్వాత గతేమిటి? అంతదాకా పోనక్కర్లేదు భర్తవుండీకూడా అతనికి కాలు పోయో, చెయ్యిరోయో, కళ్లుపోయో, అసహాయుడై యిండ్లోంచి కదలలేని దుర్గతిదాపురిస్తే ఒకరి ముఖాలోకడు చూసుకొని పిల్లల్నిపెంచడమే పనా? ఆడది తన కాళ్లమీద తను నిలబడగలగాలన్నా ఆమెకు చదువు సంస్కారాలవసరం. ఒకరి ఆడుగులకు మడుగులొత్తకుండా ఒకరి దయదాక్షిణ్యాల క్రింద బ్రతక్కుండా స్వతంత్రించి బ్రతకడానికి ఆమెకు శక్తి అవసరం" అంటూ ముగిందాడు. సుధాకర్.

హాలు ప్రతిధ్వనించేటట్టు చప్పట్లు హర్షధ్వానాలు. ఆనందంతో గీతకళ్ళు చెమ్మగిల్లాయి. అందరూ పేరు పేరునవచ్చి పలకరించి శలవు తీసుకున్నారు. సద్దుమణిగింది. తర్వాత సుధాకర్ తన ప్రెసిడెంటురూమ్‌లోనికి తీసుకువెళ్ళింది గీత, కాఫీయిచ్చి సత్కరించింది. ప్రతి అడుగునా తన హృదయం విప్పి చెప్పినట్టు ప్రవర్తించింది.

కాఫీ చప్పరిస్తూ సుధాకర్ కిటికీదగ్గరకు వెళ్ళి దానికి చేరువగా నిలబడ్డాడు. శూన్యంలోనికి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు. అంతలోనే అతని ముఖం గంభీరమైంది. అతని వెనగ్గా వచ్చి నిల్చుంది గీత, 'ఏమిటిఆలోచిస్తున్నారూ' అంది మెల్లగా.

అతను తేరుకొని "ఏం లేదు. ఇక వెళదామా?" అన్నాడు టేబిల్‌మీద కప్పుపెట్టి

"తొందరేమ్మ యింకా వుంటారా?" అంది. ఏదో అనుకుంటున్నదనిలా.

"వెళ్ళిపోవాలనుకుంటున్నాను. మీ ఆహ్వాన కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఇక ఇక్కడ నాకేం పనివుంది గనక"అన్నాడు నిర్వికారంగా అమెవైపు చూస్తూ.

'ఆహ్వానాలకే రావాలా. దాని పరిమితం వరకే వుండాలా. మా మధ్య వుండడం మీకు ఆనందాన్ని యిష్టాన్ని కలిగించదా?" అంది ఏదో నొచ్చుకుంటున్నట్టు అలకగా. అతను తన సొంతమైనట్టు భావించుకుంది. ఈ స్వతంత్రం ఎక్కడనుండి వచ్చిందో తెలీదు.

"నువ్వెందుకలా అనుకోవాలి. మీరు కోరితే మీ మధ్య వుండడానికి నాకెప్పుడూ అభ్యంతరంలేదు. అయినా ఎందుకో అనవసరంగా నాకెక్కువగా ప్రాధాన్యత యిస్తున్నట్టు కన్పిస్తుంది. కాని నువ్వనుకున్నంత గొప్పవాడినికాదు నేను" అంటూ ఆమె కళ్ళల్లోకి సూటిగా చూచాడు. ఆ చూపులోని వాడినీ వేడినీ గీత తట్టుకోలేకపోయింది. మధురాను భూతులు ఆమెను వెనకేసుకొని ఉక్కిరిబిక్కిరి చేశాయి. తలదించుకుంది. అతని ఏకవచన ప్రయోగానికి ఆమె ఆశ్చర్యచకితురైంది.

సరెన్‌గా ఆమె చేతివ్రేళ్ళను అతను పట్టుకున్నాడు. చిన్నగా నొక్కాడు. ఆమె కదిలింది. చలించింది. ముఖంమీదికెత్తి అతని కళ్ళల్లోకి జాగ్రత్తగా చూసింది. విప్పారిన ఆమె నేత్రాలు చెమర్చాయి" ఫకంటతడిపెట్టుకుంటూ వెందుకు? ఏదో నరదాకన్నాను. రా మీయింటి దగ్గర దింపుతాను. నాహోటల్ అక్కడేగా" అంటూ మెల్లగా శీతను దగ్గర తీసుకుని పువ్వులా పొదిని పట్టుకున్నాడు. ఆమె రెండుకళ్ళు తనజేబురుమాలతోవొత్తాడు. ఆమె రెండుబుజాలు పట్టుకొని మెల్లగా వదిలించుకుంటూ కారువైపు తీసుకువెళ్ళాడు.

* * *

ఆ సాయంత్రం 'చదువు ప్రదర్శనం' దిగ్విజయంగా ముగిసింది. ఆ వచ్చిన వాడివైపు కన్నెత్తికూడా చూడలేక పోయింది గీత. సుధాకర్‌లాంటి వాడినిచూసిన తర్వాత యిలాంటివాడిని ఎలా చూస్తాం? అంత వున్నత వ్యక్తినిగూర్చి వూహించుకున్న తర్వాత మాట మాత్రమైనా ఆచోటులో వీడిని ఎలా వూహించగలడం? ఆ మహనీయుడి కిచ్చే స్థానంలో అతన్ని కాదని యిలాంటివాడి దెలా ప్రతిష్ఠించడం? అనంతవనుకుంది జన్మజన్మల కర్మఫలం పాతుకుపోయినట్టు ప్రవర్తించిందన్నుకుంటూ.

వచ్చిన వాడు యింట్లోకి వెళ్ళిపోవడం తల వంచుకునే చూసింది. వెంటనే నిప్పులు గ్రక్కుతూ చెంగున లేచింది. "ఈ సంబంధం నా కసలు వద్దు. వద్దే వద్దు" గట్టిగా అరుచుకుంటూ యింట్లోకి వెళ్ళి మంచం మీద బోర్లా పడిపోయింది. ఎంత అణుచుకుందామన్నా దుఃఖం ఆగడంలేదు. వరద వచ్చినట్టు ప్రవాహంలా కట్టలు తెంచుకుని ప్రవహించింది

ఆ రాత్రి గీత ముద్ద మింగలేదు. గొంతు లోనికి నీళ్ళుపోవడం లేదు. వడుకున్న మంచం మీది నుండి లేవనే లేదు. ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పోయింది.

తెల్లవారక తెల్లవారడంతో కళ్ల తెరిచి చూసింది. కసితో కోపంతో సూర్యుడు పేడెక్కిపోతున్నాడు తొలకరి దురకర్వరగా కార్యక్రమాలు ముగించుకొని బయటకు వచ్చేసరికి తల్లిదండ్రులు-పెళ్లికొడుకు-ముగ్గురూ ఏదో మాట్లాడుకున్నారు.

తను వచ్చే సరికి వినబడుతున్న మాటలివి అతనినీ- వివాహ మన్నది యిద్దరూ యిష్టపడి చేసుకోవాల్సింది బలవంతంగా మెడవంచి పెళ్లికూర్చో, పీటలమీద కూర్చోపెట్టడమన్నది అదివిమనుషుల దుష్ట సంప్రదాయం. ఆమెను బలవంతానబూడా ఒప్పించవద్దు ఇవాళమీరు ప్రయత్న పూర్వకంగా ఒప్పించి ఆమె మనసును మార్చగలిగితే మార్చవచ్చును. కాని బలవంతాన మార్చబడిన ఆ భావాలు ఆమెలో ఎన్నాళ్ళుంటాయని? ఆ తర్వాత మా దాంపత్యం విషతుల్యమౌతుంది. అందుచేత మీ అమ్మాయి హృదయపూర్వకంగా అంగీకరిస్తేనే ముహూర్తం పెట్టండి. లేదా ఆమె కిష్టమైనవాడినే చేసుకోనివ్వండి. ఆమె ఏంచేసినా నిందుమనసుతో హర్షిస్తాను." అన్నాడు గంభీరంగా. గొంతు బొంగురుపోయింది. మాటల్లో జీర స్పష్టంగా తెలుస్తుంది. ఆ మాటల్లో త్యాగముంది. ధీరత్వముంది. ఎలాంటివాటికైనా చలించని గంభీరత వుంది.

అతనివెనకభాగం ఆమెకు కనబడుతున్నది గదిద్వారంవద్ద గీతవుంది. హాలు మధ్యలో అతను నిటారుగా నిబ్బున్నాడు. సినిమాలోలాంగ్‌షాట్‌లాతుందాదృశ్యం.చరాయి, సిల్కులాల్చీ, లాల్చీమీద చేతికి కట్టుకున్న వాచి,ఎడంచేతిలో గోల్డ్లుఫ్ టిన్ను,కుడిచేతిలో కాలుతున్న సిగరెట్, కాస్తంత చెదుడు మదుడుగా రేగిన క్రాపు, ఇది అతని వాలకం. సన్నగా, పొడుగ్గా,ఎర్రగా, హుందాగా కనబడుతున్నాడు,

అంతవరకూ ఆమెలో అణచుకొంటూన్న భావాలు యిక వుంచుకోవడం సాధ్యపడలేదు. ఆమెకుమీ తెల్యుకోవాలన్న అభిప్రాయంతో 'మీదు నాలో ఏంచూసి పెళ్ళిచేసుకోడానికి సిద్ధపడుతున్నారు' అంది ఒకడుగు ముందుకువేసి మరింతవట్టుదలగా,

అతను కృత్రిమంగా ఒక నవ్వు నవ్వాడు. "మీఆస్తిచూసి కాదు, మీఅందంచూసికాదు. మీపేదుచూసికాదు, మీతెలివితేటలకుముగ్ధుడనై అంతకంటెకాదు."

వెక్కిరింతధ్వనిచేట్టు ఎగతాళిగానవ్వింది "మరెందుకో".

అతనొక్కసారిఆమెవైపుతిరిగాడు,"మీమంచి తనంచూసి. నరవు ప్రతిష్ఠలు డబ్బు వెదజల్లి సంపాదించుకోవచ్చు పదిమంది నెత్తిమీద చేతులు పెట్టడం నేర్చుకుంటే పదిలక్షలు పోగవవచ్చు. కాని మంచి మనుషులను డబ్బిచ్చి కొనుక్కోలేంకదా" అంటూ తిరిగైనా చూడకుండా పెద్దపెద్ద అంగలేసుకుంటూ బయటకు నిష్క్రమించాడు సుధాకర్. బయట కారు స్టార్టయిన శబ్దమైంది. ఇక్కడ గీత స్పృహ తప్పిన పర్యంతం అయింది.

తల్లి నీడుతెచ్చి ఆమె ముఖంమీద దట్టింది. "అలా అయ్యావు ఏవఁమ్మా" అంది మాతృహృదయం క్షోభించగా అమ్మ అడ్డాల్లోనే కళ్ళు తెరచిన గీత "అతను వెళ్ళిపోయాడా" అంది పీరసంగా.

"వెళ్ళిపోయాడు." ఈసారి తండ్రి సమాధానం చెప్పాడు. అతని హృదయంలో అవమానపు మంటలు రగుల్తోన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. వెంటనే తండ్రిదగ్గరకు నరుగెత్తుకు వచ్చింది గీత. అతని రెండుచేతులూ పట్టుకొని ప్రాధేయపూర్వకంగా "నాన్నా నాకాయనంటే యిష్టమే. ఆయన కిప్పుడే చెప్పండి నాన్నా" అంటూ బ్రతిమలాడ సాగింది.

తల్లిదండ్రులు విస్తుబోయి కూతురువైపే చూస్తుండిపోయారు. క్షణంసేపు నమ్మలేదు. "ఉత్తరం రామెచ్చలేమ్మా ముహూర్తం కూడా పెట్టి" అంది తల్లి.

"అలాకాదు యిప్పుడే చెప్పారి. ఎందుకో నాగుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. అతనితో చెప్పేవరకూ ఆగలేను" అంటూ పెరిగా వీధిలోనికి పరుగెత్తింది.

స్థంభీభూతులైనట్టు అచేతనంగా నిలుచుండిపోయారు కన్నతల్లిదండ్రులు. డ్రైవరు తొందరగా కారు స్టార్టుచేసి ఆమెను కలిసాడు. కారులో కూర్చుని "వేగంగా స్టేషన్‌కు పోనీ" అంది గీత. వీరు స్టేషన్‌కు వెళ్ళేసరికి అప్పుడే రైలు కదులుతుంది.

గీతకు ఏచెప్తితనట్టయింది. "ఆపండి ఆపండి" అని గొంతు బద్దలుచేసుకుంది. ఏండాలెగిరిపోయినట్టు అరిచింది. కన్నీటికి బదులు ఒంటిరక్తమే కార్చాలుగా ప్రవహించేసింది. ఆ క్షణాలలో ఆమె ఏం చేయడానైనా సిద్ధంగా రెగించివచ్చినదానిలా రౌద్రంగా, భీభత్సంగా, మోరంగా, వుంది.

ఆమె పెద్రిశేకలకు ప్లాట్‌ఫారమ్ మీద వున్నవారంతా ఆమెనో వింతమృగం చూసినట్టు చూచారు.

ఏదో క్రానింగు ఉండడంచేతకాబోలుకొంత దూరం వెళ్ళాక ట్రైన్ ఆగిపోయింది. సత్వత కూడదీసుకొని పరుగుపరుగున వెళ్లింది గీత. కళ్ళల్లో నెయ్యకొంతలు, లక్షసూర్యోదయాలు, చీకటిగుండాల్లో దాక్కున్న కోటిస్వాతంత్ర్యాల వెలుగులు నింపుకుని, ఎంతో ఆదుర్దాగా పెద్దెపెద్దెకూవెదికింది, కడప్రాణం బిగపట్టుకు మరీ వెదికింది.

పస్ట్‌క్లాస్ కంపార్టుమెంట్ గేటువద్ద నిల్చున్నాడు సుధాకర్. గీత హృదయాంతరాలనుండి తెగివడే పెడబొబ్బలు వివి గెంటుకు వచ్చాడు.

అతనిచూచి గొల్లుగొల్లున ఏడ్చింది గీత.

కొంతసేపు తర్వాత హృదయం పూరుకు పడిన తర్వాత, ప్రళయకాలంలాంటి హోరు తగ్గినతర్వాత దీనంగా, బాధగా, జారిగా అంది. తెరిపే ఎందుకిలా నాటకమాడావ్. నన్నెందుకు రాచిరంపాన పెట్టి ఏడిపించావ్? నా లేతమనసు ఎంతగాయపడిందో నీకెలా తెలియచేప్పేది. "

సుధ అప్యాయంగా ఆమె శిరస్సునిమిరాడు. అతని కళ్ళల్లోకూడా నీరు తిరిగింది. తన రెండు చేతులుతోనూ ఆమెను మీదికెత్తాడు. అది ప్లాట్‌ఫారమనికూడా ఆలోచించలేదు. దగ్గరకు తీసుకొని ఆమె కళ్ళు రెండూ తుడిచాడు." మరీ ఏడికెదానిలా ఏడవకు "నేటి యువతులు అబలలు కాకూడదు సబలలని నిరూపించు. నువ్వాస్తావని నాకు తెలుసు. కాని యింత త్వరగా అనుకోలేదు, మంచేదో చెడేదో తెలిసి మందూనవు నీవు నీ మనసు అమృతంలాంటిది అయితే ఆవేశం వచ్చినా, ఆనందం కలిగినా అది కళ్ళేవరహా అణచుకోలేవు. పిచ్చిపిల్లా వెళ్ళు. తిరిగి వెళ్ళినాడు కలుసుకుందాం."

ఈ వారంలో

(తవ పేజీ తరువాయి)

శిక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

* ప్రదేశ్ హైకోర్టు అధ్యక్షుడు జనరల్‌గా శ్రీ బి. పి. సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు.

2—పార్టీ వ్యతిరేక చర్యలపై ఉత్కళ కమ్యూనిస్టు సమితి ఖండిస్తూ తీర్మానంచేసింది

** వివిధ కేంద్రాలలో సత్యాగ్రహం కొనసాగుతూంది.

* షేక్ అబ్దుల్లా ఈనెల 7 వ తేదీన విడుదల కావచ్చు.

* భోపాల్ విద్యుత్ ప్యాక్టరీ లాకౌట్ అక్రమమని ఎ